# కీర్తన 129

యాత్ర కీర్తన

ఇశ్రాయేలు ఇట్లనును –నా యౌవనకాలము మొదలుకొని పగవారు నాకు అధిక బాధలు కలుగజేయుచు వచ్చిరి

2 నా యౌవనకాలము మొదలుకొని నాకు అధిక బాధలు కలుగజేయుచు వచ్చిరి. అయినను వారు నన్ను జయింపలేకపోయిరి.

3 దున్నువారు నా వీపుమీద దున్నిరి. వారు చాళ్లను పొడుగుగా చేసిరి.

4 యెహోవా న్యాయవంతుడు; భక్తిహీనులు కట్టిన త్రాళ్లు ఆయన తెంపియున్నాడు

5 సీయోను పగవారందరు; సిగ్గుపడి వెనుకకు త్రిప్పబడుదురు గాక

6 వారు ఇంటిమీద పెరుగు గడ్డివలె నుందురుగాక; ఎదుగక మునుపే అది వాడిపోవును

7 కోయువాడు తన గుప్పిలినైనను; పనలు కట్టువాడు తన ఒడినైనను దానితో నింపుకొనడు

8 దారిన పోవువారు – యెహోవ ఆశీర్వాదము నీమీద నుండునుగాక
–యెహోవా నామమున మేము మిమ్ము దీవించుచున్నాము అని అనకయుందురు

# Psalm 129

1 Many a time have they afflicted me from my youth, may Israel now say:

2 Many a time have they afflicted me from my youth: yet they have not prevailed against me.

3 The plowers plowed upon my back: they made long their furrows.

4 The LORD is righteous: he hath cut asunder the cords of the wicked.

5 Let them all be confounded and turned back that hate Zion.

6 Let them be as the grass upon the housetops, which withereth afore it groweth up:

7 Wherewith the mower filleth not his hand; nor he that bindeth sheaves his bosom.

8 Neither do they which go by say, The blessing of the LORD be upon you: we bless you in the name of the LORD.